1st Happy Work Anniversary. Year

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 327 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 25 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 327 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 25 November 2025 PAGES : 8 PRICE : 3/-

## కర్ణాటకలో సీఎం మారనున్నారా..?
## సిద్ధూ సరికొత్త వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 24)

కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కొత్త చర్చకు తెరతీసేలా వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయిస్తే.. ఐదేళ్లు సీఎంగా కొనసాగుతానని అన్నారు. సీఎం మార్పుపై తుది నిర్ణయం పార్టీ కేంద్ర నాయకత్వంపై ఆధారపడి ఉందని వెల్లడించారు. దానిని తాను, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అంగీకరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఐదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని గతంలో వ్యాఖ్యానించిన సిద్ధరామయ్య.. ఇప్పుడు అందుకు భిన్నమైన -మిగతా 2లో

## జీవితంలో అవమానాలు సహజం.. లక్ష్యంతో పని చేస్తేనే విజయం: లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 24)

విద్యార్థుల భవిష్యత్ కోసమే ప్రవచనకర్త, ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు రూపొందించిన పుస్తకాలు అందిస్తున్నామని మంత్రి లోకేశ్ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విలువల విద్య' సదస్సులో చాగంటితో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. పిల్లల్ని సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని స్పష్టం చేశారు.

"పిల్లల్లో మార్పు ఇంటి నుంచే మొదలవ్వాలి. మహిళలను గౌరవించినప్పుడే సమాజం బాగుంటుంది. సినిమాల్లోనే కాకుండా వెబ్‌సిరీస్‌ల్లోనూ మహిళలను అగౌరవంగా చూపించకూడదు. మార్కులు తక్కువ -మిగతా 2లో

# సమాజంలో మార్పు కోసమే
# నైతిక విలువలతో కూడిన విద్య

- మహిళలను గౌరవించేలా పాఠ్యపుస్తకాల్లో మార్పులు తెస్తున్నామన్న లోకేశ్
- పెట్టుబడులతో పాటు నైతిక విలువల్లోనూ ఏపీని అగ్రగామిగా నిలుపుతామన ధీమా
- తల్లిదండ్రుల నమ్మకాన్ని విద్యార్థులు నిలబెట్టాలని పిలుపు






(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 24)

నైతిక విలువలతో కూడిన విద్య ద్వారానే సమాజంలో ఆశించిన మార్పు సాధ్యమవుతుందని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పెట్టుబడుల ఆకర్షణలోనే కాకుండా, నైతిక విలువలను పెంపొందించడంలోనూ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలుపుతామని ఆయన ఉద్ఘాటించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం నిర్వహించిన 'నైతిక విలువల'పై రాష్ట్రస్థాయి విద్యా సదస్సులో లోకేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "సమాజంలో నైతిక విలువలను పెంపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు సంకల్పించారు. ఈ పవిత్రమైన బాధ్యతను నాపై ఉంచారు. దీనికోసం ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారిని కేబినెట్ ర్యాంకు హోదాతో ప్రభుత్వ సలహాదారుగా నియమించాం. ఎంతోమంది పదవుల కోసం ఆరాటపడతారు. -మిగతా 2లో

## పార్టీ ఉంటేనే మనకు గుర్తింపు: అనిత

టీడీపీ ఉంటేనే నాయకులకు గుర్తింపు ఉంటుందన్న అనిత
అధికారం వచ్చిందని ఎవరూ నిర్లక్ష్యంగా ఉండొద్దని సూచన
స్థానిక ఎన్నికల్లో కూటమి గెలుపునకు కృషి చేయాలని పిలుపు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 24)

తెలుగుదేశం పార్టీ ఉంటేనే నాయకులుగా మనలాంటి వారికి గుర్తింపు ఉంటుందని, అధికారం చేతికి వచ్చిందన్న నిర్లక్ష్యం ఎవరిలోనూ ఉండకూడదని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో పాయకరావు పేట నియోజకవర్గ టీడీపీ కమిటీల -మిగతా 2లో

## 50 శాతం రిజర్వేషన్ల పరిమితిపై యనమల కీలక వ్యాఖ్యలు

రిజర్వేషన్ల పరిమితిపై యనమల రామకృష్ణుడు వ్యాఖ్యలు
50 శాతం పరిమితి దాటేందుకు రాజ్యాంగ సవరణ అవసరం
ఇదే నిజమైన సామాజిక న్యాయమని స్పష్టీకరణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 24)

రిజర్వేషన్లు 50 శాతం పరిమితికి మించరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో, బలహీన వర్గాలకు మేలు జరగాలంటే రాజ్యాంగ సవరణ ఒక్కటే మార్గమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ సవరణ జరిగినప్పుడే దేశంలో నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు యనమల విజ్ఞప్తి చేశారు. సమాజంలో అసమానతలను రూపుమాపడంలో ప్రభుత్వాల పాత్ర కీలకమని ఆయన గుర్తుచేశారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారానే ఇది సాధ్యపడుతుందని సూచించారు.ఈ రెండు రంగాలను బలోపేతం చేయడం వల్ల మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని, తద్వారా ప్రజల మధ్య ఆర్థిక, విద్య, ఆరోగ్యపరమైన అంతరాలు తగ్గుముఖం పడతాయని యనమల వివరించారు. బలహీన వర్గాల అభ్యున్నతి దిశగా ప్రభుత్వాలు ఈ అంశాలపై దృష్టి సారించాలని ఆయన కోరారు.

## జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు జారీ చేయాలి: చంద్రబాబు




(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 24)

రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. -మిగతా 2లో

## ప్రతి కార్యకర్తకూ అండగా.. జనసేన నాయకత్వం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 24)

జనసేన పార్టీ ప్రతి కార్యకర్తకు గుండె ధైర్యంగా నిలబడిందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కె.నాగబాబు అన్నారు. ప్రమాదవశాత్తూ మృతి చెందిన జనసేన క్రియాశీల కార్యకర్తల కుటుంబాలకు గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఆయన బీమా చెక్కులు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వేర్వేరు ప్రమాదాల్లో మృతిచెందిన 220 మంది కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రూ.11 కోట్ల విలువైన బీమా -మిగతా 2లో



## కోట్లాది భక్తుల పవిత్ర నమ్మకాన్ని విచ్ఛిన్నం చేశారు



తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ ట్వీట్
గత ప్రభుత్వం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని విమర్శ
వైసీపీ హయాంలో టీటీడీ బోర్డు భక్తుల మనోభావాలను గాయపరిచిందని మండిపాటు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 24)

తిరుమలలో కల్తీ నెయ్యి వాడకంపై జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. గత వైసీపీ ప్రభుత్వంపై, అప్పటి టీటీడీ బోర్డుపై సంచలన ఆరోపణలు చేస్తూ ఆయన ట్వీట్ చేశారు. గత ఐదేళ్ల పాలనలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశారని, వారి నమ్మకానికి ద్రోహం చేశారని తీవ్రంగా విమర్శించారు."తిరుమల కేవలం ఆలయం కాదు, అది మన భక్తికి మూలం. ప్రగాఢ విశ్వాసంతో మనమంతా అక్కడికి వెళతాం. కానీ గత ప్రభుత్వ హయాంలోని టీటీడీ బోర్డు, అధికారులు భక్తుల హృదయాలను విచ్ఛిన్నం చేశారు. మన భక్తిని వారు ఒక అవకాశంగా చూశారు" అని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి ఒక అవకాశం ఇవ్వడం ద్వారా ప్రతి భక్తుడు మోసపోయాడని ఆయన అన్నారు. -మిగతా 2లో

## జగన్‌లో ఈర్ష్య, అసూయ పెరిగిపోతున్నాయ్: మంత్రి అనగాని



(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 24)

జగన్‌కు కుట్రలు, కుతంత్రాలతోపాటు ఈర్ష్య, అసూయలు కూడా పెరిగిపోతున్నాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. కూటమి పాలనలో రైతులు సంతోషంగా ఉంటే ఆయన ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. జగన్ పాలనలో రైతులకు ఆత్మహత్యలే శరణ్యమైందన్నారు. పంచసూత్రాల పేరుతో రైతులను సాధికారులను చేస్తున్నామని, రైతులు తమ ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌తో పోటీ పడతారని చెప్పారు. రైతుల బాగు చూడలేక జగన్ పంచసూత్రాలపై ఏడుస్తున్నారని మండిపడ్డారు.

## బీజేపీ నాయకులు యామిని శర్మ, నాగలక్ష్మిని కలిసిన రావులపల్లి నాగేంద్రయాదవ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)
ఒంగోలులో రాష్ట్ర బిజెపి నేషనల్ ప్యానలిస్ట్ యామిని శర్మని, రాష్ట్ర బిజెపి కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మిని, రాష్ట్ర ఓబీసి మోర్చా మాజీ కార్యదర్శి రావులపల్లి నాగేంద్ర యాదవ్ సోమవారం ఘనంగా సన్మానించారు. వీరు నెల్లూరులో జరుగుతున్న రాష్ట్ర శిక్షణా కార్యక్రమాలకు వెళ్తూ మార్గమధ్యలో నాగేంద్ర యాదవ్ ఆతిథ్యం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర మరో బిజెపి అధికార ప్రతినిధి గాయిత్రి, గోగుల మల్లీశ్వరి, శారదా, తదితరులు పాల్గొన్నారు.

## మినిక్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 24)
మండలంలోని మన్నేటికోట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మినిక్ రెస్టారెంట్‌ను నిర్వాహకులు పారా జనార్ధన్ ఆహ్వానం మేరకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెస్టారెంట్‌కు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని, మీరు ప్రారంభించిన ఈ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను అని ఆయన అన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి రెస్టారెంట్ నిర్వాహకులు దారా జయచంద్ర ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరుతోటి గిరి, అమరనేని రాములు, పోలుబోయిన శ్రీనివాసులు, గోత్తుల రామారావు, గోత్తుల జనార్ధన్, గంట కృష్ణ, చింతల సింగయ్య, అమ్మనబోలు రమేష్, మాధవ, కిరణ్, బడితల శివప్రసాద్, దాసరి వెంకట్రావు, కోమట్ల వెంకటరామిరెడ్డి, జాజుల రవి, చలపతి, వెంకటరామరాజు, కరీం, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## షేక్ బారహిమామ్ వర్ధంతి సందర్భంగా స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన వసతి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 24)
కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో షేక్ బారహిమాం మాజీ వైస్ సర్పంచ్ (తాళ్లూరు) మొదటి వర్ధంతి సందర్భంగా స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుమారుడు రహీం భాష ప్రభుత్వ ఆసుపత్రిలోని పేదలకు భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు మాట్లాడుతూ షేక్ బారహిమం వర్ధంతి సందర్భంగా వారి కుమారులు పేదలకు భోజన సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. ఇలానే ప్రతి ఒక్కరూ వారి కుటుంబంలోని శుభ లేదా స్మరణీయ సమయంలో పేదలను గుర్తించుకొని వారికి సేవ చేసే సంకల్పాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతుల కోసం ఎంతో మంది ఆశగా ఎదురు చూస్తుంటారన్నారు. అలాంటి వారి కోసం సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు రహీం భాష, కాజా రహంతుల్లా, ఫకీర్ భాష, అల్లుడు ఖాసీం వలి, ప్రభుత్వ వైద్య సిబ్బంది, స్నేహ హస్తం సభ్యులు కాసిం పీరా, మీరా మొహిద్దిన్, గోపిశెట్టి బాల చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

### మొదటి పేజీ తరువాయి

## సమాజంలో మార్పు కోసమే నైతిక విలువలతో కూడిన విద్య

కానీ చాగంటి గారు పదవిని స్వీకరించిన తర్వాత కనీసం ప్రభుత్వ వాహనం గానీ, ఇతర సౌకర్యాలు గానీ తీసుకోలేదు. ఆయన సెల్ ఫోన్ బిల్లు కూడా ఆయనే చెల్లించుకుంటున్నారు. అలాంటి గొప్ప వ్యక్తి మార్గనిర్దేశంలో మీ భవిష్యత్తు కోసం నైతిక విలువల పుస్తకాలను రూపొందిస్తున్నాం" అని తెలిపారు.

**విద్యా వ్యవస్థలో సంస్కరణలు**

ప్రభుత్వం విద్యా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలను లోకేశ్ ఏకరువు పెట్టారు. "కేవలం 150 రోజుల్లో ఒక్క లిటిగేషన్ లేకుండా 16,347 టీచర్ పోస్టులను మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేశాం. టీచర్ల బదిలీల కోసం పారదర్శకమైన చట్టం తెచ్చాం. కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యప్రణాళికను ప్రక్షాళన చేస్తున్నాం. విద్యార్థులకు అందించే కిట్స్‌పై నాయకుల ఫోటోలు తొలగించి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు పెట్టాం. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ గారి పేరు పెట్టాం. ప్రతి శనివారాన్ని 'నో బ్యాగ్ డే'గా ప్రకటించాం. తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది" అని విద్యార్థులకు సూచించారు.ఈ బృహత్తర కార్యక్రమంలో చాగంటి కోటేశ్వరరావు గారు తమకు దిశానిర్దేశం చేయాలని లోకేశ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవితంలో అవమానాలు సహజం.. లక్ష్యంతో పని చేస్తేనే విజయం: లోకేశ్

వచ్చాయని ఆత్మహత్యలు సరికాదు. జీవితంలో అవమానాలు సహజం. లక్ష్యంతో పని చేస్తే విజయం సాధించగలం. టీచర్ల సమస్యలను చాలా వరకు పరిష్కరించాం. విద్యా విధానంలో మార్పులు తీసుకొస్తున్నాం" అని లోకేశ్ అన్నారు.

## జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు జారీ చేయాలి: చంద్రబాబు

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని, వచ్చే ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు." రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలి. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలి. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలి. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలి. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలి. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలి. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దు. పౌరులకు చెందిన అన్ని వివరాలూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలి. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా చూడాలి. ఈ ఒక్క కార్డు ద్వారానే అన్ని వివరాలూ తెలిసేలా రూపొందించాలి"అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

## పార్టీ ఉంటేనే మనకు గుర్తింపు: అనిత

ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.కార్యక్రమం ప్రారంభంలో జిల్లా అధ్యక్షుడు తాతయ్య బాబుతో కలిసి మంత్రి అనిత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, నూతన కమిటీల సభ్యులతో ప్రమాణం చేయించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదుర్కొన్న కార్యకర్తల సమష్టి కృషితోనే నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కష్టపడి పనిచేసే వారికే పార్టీలో ప్రాధాన్యత ఉంటుంది. పదవులను అలంకరణగా కాకుండా బాధ్యతగా భావించాలి" అని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో పనిచేసి కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే నర్సీపట్నం అడ్డ రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల నాటికి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ఉద్యోగం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

## కర్ణాటకలో సీఎం మారనున్నారా..? సిద్ధూ సరికొత్త వ్యాఖ్యలు

స్వరం వినిపించడం గమనార్హం. 2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ గద్దెనెక్కిన నాటి నుంచీ రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. నవంబర్ 20తో ఆ రెండున్నరేళ్ల గడువు ముగిసింది. దాంతో కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి. అందుకు తగ్గట్టే సిద్ధూ , డీకేతో పాటు వారి శిబిరాలకు చెందిన నేతలంతా దిల్లీకి రాకపోకలు సాగించడంతో ఆ ప్రచారం తీవ్రమైంది. ఇదిలా ఉంటే.. మొన్నటి వరకు ముఖ్యమంత్రి పీఠం కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లకే పరిమితమైన రాజకీయం..ఇప్పుడు మరో దారి పట్టింది. బెంగళూరులోని మల్లికార్జున ఖర్గే నివాసానికి ముఖ్యమంత్రి పదవికి ప్రధాన పోటీదారులంతా తరలివెళ్లడం గమనార్హం. ఇక, డీకే శివకుమార్ పట్ల అధిష్ఠానం కూడా అంత సానుకూలంగా లేదని తెలుస్తోంది. ఆయన తన నాయకత్వ లక్షణాలతో పార్టీని నడిపించినా ఆయనకు మద్దతుగా ఉండే నేతల సంఖ్య పరిమితమేనని భావిస్తోంది. తనకు కాదంటే అహింద వర్గానికి చెందినవారికి అవకాశం ఇవ్వాలని మొదటి నుంచి సిద్ధూ ప్రయత్నిస్తున్నారు. ఈ సందిగ్ధత పరిస్థితులను చక్కబెట్టేందుకు రాహుల్‌గాంధీ జోక్యం చేసుకుంటారని తెలుస్తోంది.

## ప్రతి కార్యకర్తకూ అండగా.. జనసేన నాయకత్వం

చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ భుజాలపై జెండా మోసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండాలని అధినేత పవన్ కల్యాణ్ ప్రవేశపెట్టిన ప్రమాద బీమా ద్వారా ఇప్పటి వరకు 1,400 మందికి పైగా కార్యకర్తల కుటుంబాలకు రూ.46.73 కోట్లు అందజేసినట్లు తెలిపారు.

## కోట్లాది భక్తుల పవిత్ర నమ్మకాన్ని విచ్ఛిన్నం చేశారు

2019 నుంచి 2024 మధ్య కాలంలో సుమారు 10.97 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని, అంటే ప్రతిరోజూ సగటున 60 వేల మంది తిరుమల వచ్చారని పవన్ గుర్తుచేశారు. సామాన్యుల నుంచి రాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి అత్యున్నత స్థాయి వ్యక్తుల వరకు అందరూ దర్శించుకునే పవిత్ర క్షేత్రంలో నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన పవిత్రమైన నమ్మకాన్ని వారు పూర్తిగా విచ్ఛిన్నం చేశారని పవన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.





## సూక్ష్మ, చిన్న పరిశ్రమలను ప్రారంభించడానికి సబ్సిడీతో కూడిన రుణం

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)
ప్రధానమంత్రి ఉపాధి సృష్టి పథకం కింద వ్యక్తులు, స్వయం ఉపాధి కోసం కొత్త సూక్ష్మ, చిన్న పరిశ్రమలను ప్రారంభించడానికి సబ్సిడీతో కూడిన రుణం పొందవచ్చని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి సృష్టి పథకం కింద లబ్దిదారులకు మంజురైన రెండు కారు యూనిట్లను సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉపాధి సృష్టి పథకం కింద వ్యక్తులు, స్వయం ఉపాధి కోసం కొత్త సూక్ష్మ, చిన్న పరిశ్రమలను ప్రారంభించడానికి సబ్సిడీతో కూడిన రుణం పొందవచ్చని, వ్యక్తిగత వ్యాపారులకు మొత్తం పెట్టుబడిలో 35% సబ్సిడీ (గరిష్ఠంగా రూ.10లక్షలు) ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. అర్హులైన లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి నారాయణ, లబ్దిదారులు, డిఆర్డిఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## "రైతన్నా-మీ కోసం" కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 24)
ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాలతో "రైతన్నా-మీ కోసం" కార్యక్రమంలో ఎర్రగొండపాలెం టీడీపీ మండల అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి పాల్గొన్నారు. యర్రగొండపాలెం మండలం అమానిగూడిపాడు గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, సర్పంచ్ దివ్య కోటేశ్వరరావు, మండల వ్యవసాయశాఖ అధికారి నీరజ, టీడీపీ నాయకులు గాలెయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు మార్కాపురం

### బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ముండ్ల అభి ఎంపిక

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 24)
స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం నందు చదువుతున్న యం.అభి జాతీయ స్థాయి అండర్ 17 కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ విద్యార్థి త్వరలో జరగనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో బాలుర విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కబడ్డీ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ప్రకాశం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జట్టులో ముగ్గురు మన జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థులు ఉండగా వారిలో ముండ్ల అభి జాతీయ కబడ్డీ పోటీలకు అర్హత సాధించడ జరిగింది. వీరికి శిక్షణ ఇచ్చినటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు డి శ్యామల దేవి, పి దామోదర్‌రెడ్డి, కె ఓబులేసులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు అభినందించారు.



షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుంది





**అర్హులైన ప్రతీ రైతుకు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయాలి**

**అన్నదాత సుఖీభవ ద్వారా 46.85 లక్షల మందికి పెట్టుబడి సాయం**

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 24)**

వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. సంతమాగులూరు మండలం కొమ్మలపాడు గ్రామంలో సోమవారం నిర్వహించిన రైతన్న సేవలో మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఇందులో భాగంగా అద్దంకి నియోజకవర్గంలోని రైతులతో మంత్రి గొట్టిపాటి సమావేశం అయ్యారు. ఇటీవల విడుదల చేసిన అన్నదాత సుఖీభవ పథకం నిధులు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ శాఖ, బ్యాంకు అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అర్హులైన ప్రతీ రైతుకు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏటా రైతుల అకౌంట్లలో విడతల వారీగా రూ.20 వేలు జమ చేస్తున్నామని అన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ పథకం అమలుకు ఏటా ప్రభుత్వం రూ.10 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తోందని అన్నారు. ఇనాం భూములు ఉన్న రైతులకు గత ప్రభుత్వం రూ.7 వేలు ఇచ్చిందని.. కానీ కూటమి ప్రభుత్వం వారి ఖాతాల్లో రూ.14 వేలు జమ చేస్తోందని పేర్కొన్నారు.

**విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ...**

అద్దంకి మండలం నాగులపాడు గ్రామంలో నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 37 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. నెడ్‌కాప్, అసిస్ట్ అనే సంస్థల సహకారంతో ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యను ప్రోత్సహించే దిశగా దాతలు ముందుకొచ్చి సైకిళ్లను అందించడం అభినందించదగిన విషయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాఠశాలకు దూరం కాకుండా, తరగతులకు గైర్హాజరు కాకుండా ఉండేందుకు, డ్రాపౌట్ల సంఖ్య తగ్గించేందుకు సీఎస్ఆర్ నిధుల సహాయంతో ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నామని ఆయన చెప్పారు. (తరువాయి 4లో...)

# జాతీయ రహదారుల ప్రాజెక్టు పనులకు భూ సేకరణ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 24)**

జాతీయ రహదారుల ప్రాజెక్టు పనులకు భూ సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం, జాతీయ రహదారుల పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ స్థానిక కలెక్టరేట్ లోని వీక్షణ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాపట్ల జిల్లా లో వెళ్లే జాతీయ రహదారులు 544జి,167ఎ,16,544డి ప్రాజెక్టు పనులను పూర్తి చేయుటకు కావలసిన భూసేకరణలో ఉండే కోర్ట్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారుల పురోగతిని మెరుగుపరిచే విధంగా అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు. బాపట్లలో రైల్వే ట్రాక్ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు కావలసిన భూసేకరణ విషయమై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆరా తీశారు. భూ సేకరణకు సంబంధించి రెవిన్యూ అధికారులు, రైల్వే అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన చేసి నివేదిక అందజేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు అదనంగా 2.53 ఎకరాల భూమి కొరకు ప్రతిపాదన పంపాలని జిల్లా కలెక్టర్ రైల్వే అధికారులకు సూచించారు. చుండూరు మండలం మోదుకూరు, చుండూరు వద్ద లెవెల్ క్రాసింగ్ పనులను వేగవన్నం చేయాలని ఆయన అన్నారు.బాపట్లలో రైల్వే స్టేషన్ పరిసరాల అభివృద్ధికి సంబంధించి స్థల సేకరణ విషయంలో (తరువాయి 4లో...)

# 2026 ఏప్రిల్ 1 న ప్రధాన మంత్రి అవార్డు జిల్లా కు రావాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 24)**

జిల్లాలో కేంద్ర ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అములు చేసి జిల్లాకు ప్రధానమంత్రి అవార్డు వచ్చేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం రాత్రి జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హల్ నందు హల్ నందు 2026 సంవత్సరం ప్రధానమంత్రి అవార్డులకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అములు చేసి జిల్లా కు ప్రధానమంత్రి అవార్డు వచ్చేలా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. 2026 ఏప్రిల్ 1 ప్రధానమంత్రి అవార్డు అందజేయడం జరుగుతుందని. దేశంలో 747 జిల్లాల కలెక్టర్లు ప్రధాన మంత్రి అవార్డుకు దరఖాస్తులు చేస్తారని తెలిపారు. అందులో భాగంగా ప్రధానమంత్రి అవార్డుకు జిల్లా నుండి దరఖాస్తు చేయడం జరుగుతుందని తెలిపారు. హర్ ఘర్ జల్ యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ), ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్), మిషన్ ఇంద్రధనుష్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన స్వనిధి కిసాన్ క్రెడిట్ కార్డ్ కెమ్ (రైతులు), ప్రధాన మంత్రి మాతృ అందన యోజన, పిఎం - విశ్వకర్మ, ప్రధాన మంత్రి పోషణ యోజన, పిఎం ముద్రా యోజన, 11 పథకాలు జిల్లాలో సంతృప్త విధానాన్ని ఊహించే మిశ్రమ పథకాలు జిల్లా లో పూర్తి స్థాయిలో అములు జరిగేలా సంబందిత శాఖాధికారులు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, సిపిఓ ఏఎస్ రాజు, పిడిలు ఐసిడిఎస్, గృహ నిర్మాణ సంస్థ రాధమాదవి, వెంకటేశ్వరరావు, గ్రామ వార్డుల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత ఎస్సీ కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహార్**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)**



ఒంగోలు, చీమకుర్తి మండలం బండ్లమూడి అగ్రవర్ణాల దాడిలో గాయపడిన బాధిత ఎస్సీ కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహార్ అన్నారు. సోమవారం చీమకుర్తి మండలం బండ్లమూడి ఎస్సీ కాలనీలో ఇటీవల జరిగిన అగ్రవర్ణాల దాడిలో గాయపడ్డ బాధితులను రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహార్ మాట్లాడుతూ బండ్ల మూడి అగ్రవర్ణాల దాడిలోగాయపడ్డ (తరువాయి 4లో...)

# అందలాకు పుట్టినిల్లుగా మల్లవరం డ్యామ్













సాయంకాల వేళ చేస్తున్న మల్లవరం డ్యామ్ దృశ్యాలు విహారయాత్రికుల కళ్లను కట్టిపడేస్తున్న పరిస్థితి...... సోమవారం సాయంత్రం వేళ మల్లవరం డ్యామ్ వద్ద సూర్యుడు అస్తమిస్తున్న తరుణంలో షణ్ముఖ వెలుగు కెమెరాలో బంధించిన దృశ్యాలు ఇవీ.....

(ఉబ్బా అశోక్, షణ్ముఖ వెలుగు స్టాఫ్ ఫోటోగ్రాఫర్, ఒంగోలు)

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 32 రోజుల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా

(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, నవంబర్ 24)
బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి బొలెరో తోలుతూ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డారు. బేస్తవారిపేట ఎస్ఐ గిద్దలూరు కోర్టు నందు హాజరు పరిచారు. ఏజెఎఫ్‌సిఎం న్యాయమూర్తి భరత్ చంద్ర సదరు వ్యక్తికి 32 రోజులు జైలు శిక్ష, రూ.10,000 జరిమానా విధించారు.

# బాధితులకు అండగా నిలుస్తున్న ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె ఎస్ జవహర్

## జవహర్‌కు అభినందనలు తెలియజేసిన ఎంఎస్‌పిఎస్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)
చీమకుర్తి మండలం బండ్లమూడి మాదిగల పై ఈ నెల 3వ తేదిన ఆ గ్రామానికి చెందిన అగ్రకులాల రెడ్లు దాడి చేసిన సంగతి విధితమే. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కే జవహర్ బండ్లమూడి మాదిగ పల్లెని సందర్శించి, బాధితులకు అండగా ఉంటానని తెలియజేయడం పట్ల, సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. ఈ ఘటనపై మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో మొట్టమొదటగా స్పందించి, ఒంగోలు రిమ్స్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి, చీమకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడి ఘటనకు బాధ్యులైన వారిపై, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు, దాడి కేసు నమోదు చేయాలని కోరడం, అనంతరం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజును కలిసి, ఆ ఘటనపై తక్షణమే నిందితులను అరెస్ట్ చేయాలని, అదేవిధంగా వారికి అన్ని రకాలుగా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశామన్నారు.గత మంగళవారం18వ తేది విజయవాడలో, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్ ని కలవడం, వారు బండ్లమూడి బాధితులను సందర్శిస్తానని తెలియజేయడం జరిగింది. ఆ రోజు చెప్పిన విధంగా, సోమవారం చీమకుర్తి మండలం బండ్లమూడి మాదిగపల్లెకి వచ్చి, బాధితులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని, ప్రభుత్వ పరంగా రక్షణ చర్యలతో పాటు, సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపడతానని వారికి హామీ ఇవ్వడం పట్ల, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ ని ఒంగోలులో మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ ఆధ్వర్యంలో, శాలువా కప్పి సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి ఎస్ ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్, పొగడ్త నారాయణ, సురేష్, ఇమ్మానియల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)
ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్ట పరిహారం మరియు కారుణ్య కోటా కింద ఉద్యోగాలు పొందిన ఇద్దరికి సోమవారం గ్రీవెన్స్ హాలులో ఆయన నియామకపత్రాలను అందించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులో బాధితుడు మాగులూరి రవికుమార్ చనిపోవడంతో అతని భార్య సలోమికి, రోడ్లు భవనాల శాఖలో వర్క్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న గురవయ్య చనిపోవడంతో ఆయన కుమారుడు భార్గవ్ కు ఉద్యోగాలు లభించాయి. విధుల నిర్వహణలో నైపుణ్యం పెంచుకొని ఉన్నత స్థానాలకు ఎదిగేలా పనిచేయాలని వీరికి కలెక్టర్ సూచించారు.

# మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ దంపతులకు శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, నవంబర్ 24)
మండల వైయస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గురజాల రమేష్ (చిన్నారి) సోమవారం హైదరాబాదులో మాజీ మంత్రి, వైయస్ఆర్ సీపీ పిఏసి సభ్యులు, కొండేపి నియోజకవర్గ ఇంఛార్జి ఆదిమూలపు సురేష్, విజయలక్ష్మి దంపతుల 34వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసిన వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురజాల రమేష్ సతీమణి లలితలు వారికి పూల బొకే అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుంది







అద్దంకి నియోజకవర్గ పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 5 వేలకు పైగా విద్యార్థులకు ఇప్పటి వరకు సైకిళ్లను ఉచితంగా అందించామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. ఇందులో అద్దంకి జూనియర్ కళాశాల విద్యార్థుల కూడా ఉన్నారని గుర్తు చేశారు.

**కమ్యూనిటీ హాలు ప్రారంభం...**

అనంతరం నాగులపాడు గ్రామంలో రూ.30 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను




మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. స్థానికులకు అంకితం ఇచ్చారు. గ్రామ ప్రజల సామూహిక అవసరాలను తీర్చే వేదికగా ఈ కమ్యూనిటీ హాల్ నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా అర్జీలు స్వీకరించిన మంత్రి.. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# బాధిత ఎస్సీ కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది







బాధితులను పరామర్శించిఇక్కడ పరిస్థితులను తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని ఆయన చెప్పారు. అగ్రవర్ణాల దాడులకు గురైన ఎస్సీ బాధిత కుటుంబములో ఒకరికి ఉద్యోగం, ఎకరాచొప్పున భూమి, నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామని ఆయన చెప్పారు. దాడిలో గాయపడ్డ ఎస్సీల కుటుంబంలో ముగ్గురికి నివేశ స్థలాలు, గృహ నిర్మాణాలు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. బండ్లమూడి అగ్రవర్ణాల దాడిలో గాయపడ్డ బాధితులకు న్యాయం అందించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. బండ్లమూడి అగ్రవర్ణాల దాడిలో గాయపడ్డ బాధితుల పై పెట్టిన కౌంటర్ కేసులను తొలగించాలని ఆయన పోలీసు అధికారులను ఆదేశించారు. గ్రామంలో కులవివక్షత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు. గ్రామంలో సామరస్య వాతావరణం కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ నాయక్, ఒంగోలు రెవిన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీప్రసన్న, చీమకుర్తి తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు రుద్రపోగు సురేష్, వై కె విశ్వనాథన్, మున్నంగి నాగరాజు, దుడ్డు రామకృష్ణ, దున్న సాంబయ్య, వెంకటేశ్వర్లు, తొర్రటి ఆనంద్, శేషం మోషే, తదితరులు పాల్గొన్నారు.



# అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 24)
మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తలమల్ల, వేలూరు, ఉప్పలపాడు, గోగినేనివారిపాలెం గ్రామాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 24 నుంచి 29 వరకు వ్యవసాయ అనుబంధ ల సేకల ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయం మరియు అనుబంధ శాఖల అధికారులు ప్రతి రైతు కుటుంబం ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే రసాయనికి ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరిస్తూ ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు వెళ్లే విధంగా చూడాలని తెలియజేశారు రైతులు వద్ద ఏ యంత్రం పరికరాలు వాడుకలో ఉన్నాయి వారికి అవసరమైన యంత్ర పరికరాలు తెలుసుకోవడం రైతుల వద్ద నుండి సలహాలు సూచనలు తీసుకొని ప్రభుత్వాన్ని తెలియజేయడం జరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ శాఖలు, ఉద్యానవన సహాయకులు మరియు గ్రామ పసంవర్ధక అధికారి, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ ఎనర్జీ అసిస్టెంట్ అధికారి, సొసైటీ అధికారులు నీటి సంఘాల అధికారులు అభ్యుదయ రైతులు పాల్గొంటారు ఈ కార్యక్రమం తర్వాత డిసెంబర్ 3 తేదీన రైతు సేవ కేంద్రంలో వర్క్ షాప్ ని ఏర్పాటు చేసి రానున్న మూడు సీజన్లకు సంబంధించిన ప్రాణానికను తయారు చేయడం జరుగుతుందని తెలియజేశారు.





# జాతీయ రహదారుల ప్రాజెక్టు పనులకు భూ సేకరణ వేగవంతం చేయాలి

పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఆయన రైల్వే అధికారులకు తెలిపారు. బాపట్ల జిల్లాలో ప్రవహించే ఈస్ట్ తుంగభద్ర డ్రైన్, రొంపేరు రైట్ అర్మ్, సాఖీ డ్రైన్, గుంటూరు ఛానల్, గణపవరం స్వామి డ్రైన్, నల్లమడ డ్రైన్ ఆధునీకరణ పనులలో సమస్యలను అధిగమించి పనులు వేగవంతం చేయాలని, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ డ్రైనేజీ శాఖాధికారులకు పలు సూచనలు చేశారు. బాపట్ల జిల్లాలో దారిద్య రేఖకు దిగువన ఉన్నటువంటి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను కేటాయింపుకు స్థల సేకరణలో తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ల్యాండ్ సెక్షన్ సూపర్డెంట్ కు తగు సూచనలు చేశారు. జిల్లాలోని బాపట్ల, చీరాల, అద్దంకి, రేపల్లె మండలాల్లో సేవేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల సేకరణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్డీవోలకు సూచించారు. జిల్లాలో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు, పలు మండలాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి స్థల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ల్యాండ్ ఎక్విజిషన్ సెక్షన్ సూపర్డెంట్ శ్రీలక్ష్మి, వీక్షణ సమావేశం ద్వారా బాపట్ల, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారులు గ్లోరియా, చంద్రశేఖర్, అద్దంకి, జే పంగులూరు, చీరాల, పర్చూరు, కారంచేడు తాహాసిల్దార్లు, జాతీయ రహదారులు, రైల్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మైనంపాటికి ఘన సన్మానం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)
ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సాంస్కృతిక సమితి, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు విజయవాడ, తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం జరిగిన కవి సమ్మేళనాల్లో అనేకమంది కవులు కళాకారులు ,రచయితలు పాల్గొన్నారు. మొదటి ఆవృత్తంలో ఒంగోలుకు చెందిన ఎర్రన సాహిత్య పరిషత్ అధ్యక్షుడు మైనంపాటి సాయికుమార్ తన కవితలను వినిపించారు. వర్తమాన సమస్యలను ఆయన తన కవిత్వంలో ప్రతిబింబించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో, జరుగుతున్న ఈ కార్యక్రమంలో తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్ డి విల్సన్ ఉత్సవ కమిటీ కన్వీనర్ కలిమిశ్రీ, సాహిత్య వేత్తలు, బిక్కి కృష్ణ, జి వి పూర్ణచంద్ర, తదితరులు ఆయనను ఘనంగా సత్కరించారు.

# రైతులు ముందుగానే ఆర్ఎస్కెలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలి







## 7337359375 వాట్సాప్ నెంబర్‌కు హాయ్ అని పంపితే మీకు స్లాట్ బుక్ చేస్తారు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 24)

జిల్లాలో వరి ధాన్యం సేకరణలో సమస్యలు తలెత్తకుండా రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని అమృతలూరు మండల కేంద్రం నందు రైతు సేవ కేంద్రం లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూన్న జిల్లాలో వరి ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బంది లేకుండా అత్యంత పారదర్శకతతో కొనుగోలు ప్రక్రియ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రేడ్-ఏ క్వింటా రకం ధాన్యం ధర రూ.2,389లు కాగా, సాధారణ రకం ధాన్యానికి క్వింటా రూ.2,369లుగా ప్రభుత్వం ధర నిర్ణయించిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే క్వింటాకు రూ.69లు ధర పెరిగిందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా ఆన్ లైన్ ద్వారా మిల్లులు, రైతులను అనుసంధానం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 117 రైతు సేవా కేంద్రాల ద్వారా వరి కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు ముందస్తుగా ఆర్.ఎస్.కె.లలో తమ పేర్లు నమోదు చేసుకోవలని,73373 59375 వాట్సాప్ నెంబర్ కు హాయ్ అని పంపితే మీకు స్లాట్ బుక్ చేసుకుంటే వారి మొబైల్ ఫోన్ కు తెలుగులోనే సమాచారం వస్తుందన్నారు. రైతులు తమకు కేటాయించిన సమయంలోనే ధాన్యం తెచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వరి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం సేకరణలో సమస్యలు తలెత్తకుండా రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేయాలని సేకరణ సిబ్బందికి మూడు పర్యాయలు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. బంగాళాఖాతంలో సాండియో అల్పపీడనం ఏర్పడుతుందని వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ధాన్య తడవకుండా తార్పాలిన్ పట్టాలను అందుబాటులో వుంచ్చుకోవలని రైతులకు సూచించారు. ధాన్యం తెచ్చే రైతులు 17 శాతం కంటే తక్కువ తేమ ఉండేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంకా ఏమైనా మీ ఊరిలో సమస్యలు ఉన్నాయాని కలెక్టర్ గ్రస్థులను అడగా వీధి దీపాలు లేవని కలెక్టర్ గ్రామస్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పంచాయతీ కార్యదర్శిని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ యన్ రామలక్ష్మి, పౌర సరాఫరాల శాఖ డియం శివ పార్వతి, తహశీల్దార్, యంపిడిఓ, పంచాయతీ సెక్రటరీ, సచివాలయ, వ్యవసాయ పౌరసరఫరాల శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

## సిపిఐ పోరాటంతో దిగి వచ్చిన సర్పంచ్

### లబ్ధిదారులకు పట్టాలు వెనక్కిచ్చిన సర్పంచ్



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 24)

వలేటివారిపాలెం మండలం కొండసముద్రం గ్రామంలో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన 86 కుటుంబాలకు జగనన్న కాలనీ కింద ఇల్లు నిర్మించుకునేందుకు స్థలాలను కేటాయించి పట్టాలను మంజూరు చేస్తూ అప్పటి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదుగా పట్టాలను అందజేశారు. అయితే వారికి పట్టాలు అందిన వెంటనే గ్రామ సర్పంచ్ వారి వద్ద నుండి ఆ పట్టాలను వెనక్కి తీసుకొని వారి వద్దనే ఉంచుకొని వారిని ఇబ్బందులు పెడుతూ వచ్చాడు. ఈ సందర్భంలో విద్యుత్ అధికారులు అక్కడ ఇల్లు నిర్మాణాలు లేకపోవడంతో విద్యుత్ స్తంభాలను తొలగించారు. దాంతో వారు ఇదేమిటని సర్పంచ్‌ను ప్రశ్నించగా పట్టాలు నా వద్దనే ఉన్నాయి వాటితో మీకేం పని అంటూ అన్ని నేను చూసుకుంటాను అని చెప్పి బెదిరింపు ధోరణిలో మాట్లాడడంతో చేసేది ఏమీ లేక లబ్దిదారులు మౌనంగా ఉండి పోయారు. దాంతో లబ్ధిదారులు సిపిఐ (భారత కమ్యూనిస్టు పార్టీ) ని ఆశ్రయించగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు తన బృందంతో కొండ సముద్రం గ్రామానికి వెళ్లి నిజ నిజాలు తెలుసుకొని పోరాటం కొనసాగించింది. దాంతో ఆ గ్రామ సర్పంచ్ తగ్గి సోమవారం లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. దీంతో లబ్ధిదారులు సిపిఐ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ నిరుపేదల పట్టాలను తీసుకొని వారిని ఇబ్బందులు పెట్టడం సరికాదని ఆయన అన్నారు. భూ పోరాటాలకు సిపిఐ ప్రజలకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి నియోజకవర్గంలో ఇలాంటి సమస్యలు ఇంకా ఏమైనా ఉన్నాయా అని తెలుసుకొని వారికి న్యాయం చేయాలని కోరారు. కొండ సముద్రంలో జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకొని వారికి అక్కడ ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం కేటాయించిన నగదును వారికి అందజేయడంతో పాటు అన్ని వసతులను కల్పించాలని ఆయన కోరారు. ఆయన వెంట సిపిఐ, ఏఐటియుసి నాయకులు యర్రంశెట్టి ఆనందమోహన్, తదితరులు ఉన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)

ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో వచ్చిన అర్జీలను సకాలంలో గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కుమార్, జాన్సన్, విజయజ్యోతి, కళావతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చిన అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా పలువురు అర్జీ దారులతో మాట్లాడి అర్జీ పరిష్కారం విధానం గురించి వారి స్పందన తెలుసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన సమస్యలను నిర్ణీత గడువులోపు చిత్తశుద్ధితో పరిష్కరించడంతో పాటు దరఖాస్తులు మరల రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ప్రతి కార్యాలయంలో ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందని, సమస్యల పరిష్కారం కోసం అధికారుల వద్దకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించడమే కాక, వారి సమస్యను సావధానంగా విని నిబంధనల మేరకు సానుకూల విధానంలో పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సమస్య పరిష్కారం అయిన తరవాత పరిష్కార విధానం, దరఖాస్తుదారుల సంతృప్తి చెందారా లేదా అన్న విషయాన్నీ అధికారులు స్వయంగా ఫోన్ చేసి తెలుసుకోవాలని, అప్పుడే ప్రభుత్వ సేవల పై ప్రజలకు అనుకూల అభిప్రాయం ఏర్పడుతుందన్నారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పీ సీఈవో

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 24)

కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం నెల్లూరు జిల్లా జడ్పీ సీఈఓ ఎల్ శ్రీధర్‌రెడ్డి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పరిషత్ నుంచి కందుకూరు నియోజకవర్గానికి రావలసిన నిధులు, అభివృద్ధి పై చర్చించారు. ముందుగా తమ కార్యాలయానికి వచ్చిన జడ్పి సీఈఓను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శాలువాతో సత్కరించారు.





## అంజనపురం కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కరించాలి

### తహసిల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన ఎస్సీ పాలెం యువకుల



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 24)

మండల కేంద్రంలోని అంజనపురం కాలనీలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉంది. కాలనీలో నివసిస్తున్న ఎస్సీ వాసులు సరైన విద్యుత్ సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎస్సీ పాలెం యువకులు సోమవారం మండల తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం కాలనీలో కరెంట్ లేక సుమారు 12 కుటుంబాలు విద్యుత్ లేక చీకటిలో జీవనం కొనసాగిస్తున్నాయని వారు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా అందుబాటులోకి రావడానికి కనీసం 7 కరెంట్ స్తంభాలు అవసరమని, కాలనీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. రాత్రివేళ భద్రతా సమస్యలు, విద్యార్థుల చదువులో అంతరాయం, అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు వంటి సమస్యలు విద్యుత్ స్తంభాల లేమితో పెరుగుతున్నాయని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన తహశీల్దార్ వెంటనే విద్యుత్ అధికారులకు ఈ సమాచారం తెలియజేశారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. కాలనీ వాసులు తమ అభ్యర్థన పై అధికారులు త్వరితగతిన స్పందిస్తారని ఆశిస్తున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సెమిస్టర్ ఇంటర్న్‌షిప్ పై అవగాహన కార్యక్రమం






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 24)

మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సోమవారం సెమిస్టర్ ఇంటర్న్ షిప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటర్న్ షిప్ కో-ఆర్డినేటర్ తేజస్వీ మాట్లాడుతూ డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆరవ సెమిస్టర్ పూర్తిగా ఇంటర్న్ షిప్ చేయవలసి ఉంటుందని, దీనిలో భాగంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుంది. కావున విద్యార్థులందరూ తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఎక్స్.ఎల్.ఆర్ తరఫునుండి జనరల్ ఏఐ, ప్రాంప్ట్ ఇంజినీరింగ్ మరియు చాట్ జిపిటి కోర్సులను ప్రతిపాదించడం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్ సుధారాణి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వాడుకలో ఉన్న ఏఐను, చాట్ జీపీటీ కోర్సులను ఈఇంటర్న్ షిప్ ద్వారా నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 20 మంది లబ్ధిదారులకు రూ.12.33 లక్షలు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)

ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు సోమవారం మధ్యాహ్నం 20 మంది లబ్ధిదారులకు సోమవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు రూ.12.33 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులను టెట్ పరీక్ష నుంచి మినహాయించాలి

### ఆపస్ వినతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులను టెట్ పరీక్ష నుండి మినహాయించాలని కోరుతూ దేశవ్యాప్తంగా అందరూ పార్లమెంటు సభ్యులకు వినతిపత్రం సమర్పించాలని అఖిల భారతీయ సైక్సిక్, ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పిలుపు మేరకు నేడు ఒంగోలులో ఈ విషయాన్ని పార్లమెంటులో ప్రస్తావించి విద్యా హక్కు చట్టాన్ని సవరించాలని బిల్లు కోరుతూ ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి వినతిపత్రం సమర్పించినట్లు ఆపస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి సిహెచ్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రమోషన్ కొరకు ప్రతి ఉపాధ్యాయుడు టెట్ రాయాలనడం సమంజసం కాదని ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సిహెచ్ హిమజ, జిల్లా అధ్యక్షులు కె మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు ఎస్ నాగ ప్రకాష్, కార్యాలయ కార్యదర్శి కె నరసింహం, ఒంగోలు మండల బాధ్యులు జి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 7 రోజుల ప్రత్యేక శిబిరం యరజర్లలో ప్రారంభం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)

క్విస్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 నిర్వహిస్తున్న 7 రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సోమవారం యెరజర్ల గ్రామంలో ప్రారంభమైంది. డాక్టర్ ఎన్ఎస్‌కేసి వికసిత్ భారత్ ట్రస్ట్ భాగస్వామ్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై వి హనుమంతరావు ప్రారంభించి, గ్రామాభివృద్ధిలో యువత సేవాధర్మం ఎంత ముఖ్యమో వాలంటీర్లకు వివరించారు. క్విస్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ సూర్య కళ్యాణ చక్రవర్తి వాలంటీర్లతో మాట్లాడి స్వదేశీ భావన, వికసిత్ భారత్ విజన్ గురించి చర్చించారు. యువత జాతీయ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. కార్యక్రమాన్ని జిల్లా నోడల్ ఆఫీసర్ ఎన్ఎస్ఎస్ డాక్టర్ ఏ వసుబాబు, డీన్ ఎన్ఎస్ఎస్ డాక్టర్ జి నవనీతకృష్ణన్ సమన్వయం చేశారు. గ్రామం నుండి రామకృష్ణ (పంచాయతీ కార్యదర్శి), హరిబాబు (వైస్ ప్రెసిడెంట్), శ్రీనివాసరావు, శ్రీను (టీడీపీ నాయకుడు), పాఠశాల హెడ్‌మాస్టర్ ప్రవీణ్, తదితరులు హాజరై శిబిరానికి తమ మద్దతు తెలిపారు. వారం రోజుల పాటు గ్రామ శుభ్రత, మొక్కల నాటకం, వైద్య శిబిరం, అవగాహన కార్యక్రమాలు, పాఠశాల విద్యార్థులతో పరస్పర చర్యలు వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ యూనిట్ తెలిపింది.

# దళిత నేత నీలం కృషితో మాదిగ యువకుని బలవన్మరణం కేసులో భార్యకు ప్రభుత్వ ఉద్యోగం మంజూరు చేసిన జిల్లా కలెక్టర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)

పొదిలి పట్టణానికి చెందిన మాగులూరి రవికుమార్ అను మాదిగ యువకుని బలవన్మరణం కేసులో భార్య సలోమికి దళిత నేత నీలం నాగేంద్రరావు సంవత్సరం ఆరు నెలల కృషి ఫలితంగా ప్రభుత్వ ఉద్యోగం మంజూరైనది. సోమవారం జిల్లా కలెక్టర్ రాజాబాబు గ్రీవెన్స్ సెల్ లో రెవెన్యూ శాఖలో అటెండర్‌గా ఉద్యోగ నియామక ఉత్తర్వులు దళిత నేత నీలం సమక్షంలో అందజేశారు. పొదిలి టైలర్స్ కాలనీకి చెందిన మాగులూరి రవికుమార్ ఆటో నడుపుకుంటూ అదే కాలనీలోని బిసి కులానికి చెందిన మహిళతో సహజీవనం చేసేవాడు ఈ క్రమంలో రవి మాదిగ కులానికి చెందినవాడు కావడంతో బీసీ మహిళ బంధువులు భాస్కరాచారి తదితరులు రవి పై కక్ష పెంచుకున్నారు. రవి ఇంటికి వచ్చి చంపుతామని బెదిరించి వెళ్లారు. రవి కుటుంబ సభ్యులకు కూడా రవిని మహిళతో సహజీవనం మానేయాలని ఒత్తిడి తెచ్చారు. కానీ ఐదు సంవత్సరాలుగా ఉన్న సహజీవన సంబంధాన్ని రవి వదులుకోలేక ఇంట్లో ఉన్న లక్ష రూపాయలు నగదు తీసుకొని వెళ్ళిపోయాడు. ఈ సంఘటన 2024 సంవత్సరం ఫిబ్రవరి 6వ తేదీన జరిగింది. మరుసటి రోజు రవికుమార్ శవం రవి సహజీవనం చేసిన మహిళ ఇంట్లో ఉంది ఈ ఘటన 35/2024 అనుమానాస్పద మరణంగా పోలీస్ కేసు నమోదు చేశారు. పొదిలి



పోలీసులు శవాన్ని హడావుడిగా బంధువులు ఎవరు దగ్గరకు రాకుండా తీసుకువెళ్లిపోయారు. పోలీస్ స్టేషన్ చుట్టూ రవి కుటుంబ సభ్యులు తిరిగిన పోలీసులు పట్టించుకోలేదు అంతట మాగులూరు రవి కుటుంబ సభ్యులు ఒంగోలులో ఉన్న దళిత నేత నీలం నాగేంద్రరావు వద్దకు వచ్చి తమకు న్యాయం చేయాలని కోరారు. అంతట నీలం నాగేంద్రరావు పొదిలి వెళ్లి ఎస్సై వేమన మరియు అప్పటి సీఐ వెంకటేశ్వర్లను కలిసి ఈ కేసును ఎందుకు అనుమానాస్పద మరణం గానే ఉంచారని ప్రశ్నించారు. సంవత్సరం అయినా పోస్ట్ మార్టం రిపోర్ట్ ఎందుకు తెప్పించలేదని 306గా మార్చలేదని ప్రశ్నించారు. ఎస్సీ కులానికి చెందినవారు ఇతర కులాలచే వేధించబడి బలవన్మరణం చెందితే ఎస్సీ ఎస్టీ యాక్ట్ వేయవలసి ఉందన్నారు. ఆ సెక్షన్ రాదని పొదిలి సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ యాక్ట్‌గా మార్చాలంటే దర్శి డిఎస్పి అనుమతి తీసుకోవాలని కాలయాపన చేశారు. మరల నీలం నాగేంద్ర దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, అప్పటి జిల్లా ఎస్పీ దామోదర్‌కు ఈ కేసులో లీగల్ ఒపీనియన్ తెప్పించి ఎస్సీ, ఎస్టీ యాక్ట్‌గా వేయించవలసిన సెక్షన్ కూడా సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఈ కేసులో 306 ఎస్సీ, ఎస్టీ యాక్ట్‌గా దర్శి డిఎస్పి మార్చారు. వెంటనే అప్పటి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ఫిర్యాదు చేసి మాగులూరి రవి భార్య సలోమికి రూ.8,25,000 రిలీఫ్, తల్లి దైవ కటాక్షం కు రూ.6250 ఎస్సీ, ఎస్టీ మంత్లీ పెన్షన్, నీలం నాగేంద్ర మంజూరు చేయించారు. బలవన్మరణం పొందిన మాగులూరి రవి భార్య సలోమికి దళిత నేత నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ రాజాబాబు రెవెన్యూ శాఖలో అటెండర్ ఉద్యోగం మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఓబులేసు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవి, దళిత నాయకులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కార్యదర్శి కాకుమాను రవి, పత్రా బంగారం, తదితరులు ఉన్నారు.

## రైతు సంక్షేమానికి ఎంతైనా ఖర్చు చేస్తాం ఇప్పటికే రెండుసార్లు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల



### చెరువులు, పంట కాలువల పటిష్టతపై దృష్టి పెడుతున్నాం

### రైతులంటే చంద్రబాబుకి ఎంతో ప్రేమ

### పెద్దపట్టపుపాలెంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 24)

మండలంలోని పెద్దపట్టపుపాలెం గ్రామంలో సోమవారం రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతుల ఇళ్లకు వెళ్లి, ఈ ఏడాదిన్నరకాలంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేసిన పథకాలను కరపత్రాల రూపంలో వివరించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం ఇప్పటికే రెండు విడతలుగా, అన్నదాత సుఖీభవ పథకం నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రైతు రథం పథకం ద్వారా ట్రాక్టర్లు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతు భరోసా క్రింద 20 వేలు ఇస్తామని చెప్పి రెండుమూడు విడతల్లో కేవలం 13,500 మాత్రమే ఇచ్చారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రైతులను పూర్తిగా గాలికి వదిలేయడంతో, వ్యవసాయరంగం సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. అలాగే వేట విరామ సమయంలో మత్స్యకారులకు వైసిపి ప్రభుత్వం 10 వేలు మాత్రమే ఇవ్వగా, చంద్రబాబు నాయుడు గారు మత్స్యకార సేవ పేరుతో, ఆ మొత్తాన్ని రెట్టింపు చేశారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. అలాగే మత్స్యకారులకు అన్యాయం చేసేలా జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన 217 జీవోను కూడా రద్దు చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులను ఇబ్బంది పెట్టిన విషయాన్ని ఎవరూ మర్చిపోలేరని అన్నారు. తమ ప్రభుత్వంలో ఎక్కువగా మేలు జరుగుతున్న విషయాన్ని రైతులే స్వయంగా చెబుతుంటే ఆనందంగా ఉందని ఎమ్మెల్యే గారు చెప్పారు. నియోజకవర్గంలో కుంటలు చెరువుల పటిష్టత, పంట కాలువల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రైతుల కోసం ప్రవేశపెడుతున్న పథకాలు, సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గారు సూచించారు. అలాగే గ్రామాల్లో సమస్యలను తన దృష్టికి గాని, అధికారుల దృష్టికి అని తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి కె.వి శేషారెడ్డి, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఏ.డి శాంతి, మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తూపిలి రమేష్, ఆవుల వాసు, పుల్లా వెంకట్, అశోక్, బ్రహ్మారెడ్డి, నాగరాజు, ప్రళయకావేరి రామ్మూర్తి, ఆవుల రామ్మూర్తి, కాటంగారి జయరాజు, ఆవుల శ్రీరాములు, ఆవుల జనార్ధన్, తూపిలి సిద్దు, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.








## రైతన్న మీకోసం వారోత్సవాలు ప్రారంభం





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 24)

యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో రైతన్న మీకోసం వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం ఈ నెల 24 నుండి 29 వరకు జరుగుతుంది. డిసెంబర్ 3వ తేదీన గ్రామస్థాయిలో వర్క్ షాప్ నిర్వహించి రబీ 2025- 26, ఖరీఫ్, రబీ 2026-27 యాక్షన్ ప్లాన్ ప్రతి రైతుకు తయారు చేయడం జరుగుతుంది. ఈ వారం పాటు జరిగే వారోత్సవాలలో గ్రామస్థాయి సిబ్బంది అయినటువంటి రైతు సేవ కేంద్ర సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ ఎనర్జీ అసిస్టెంట్, అభ్యుదయ రైతు, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది కలిసి ఒక బృందంగా ఏర్పడి గ్రామ స్థాయిలో ప్రతి రైతు కుటుంబం వద్దకు వెళ్లి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు వివరించడం, రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వలన కలిగే ప్రయోజనాలు వివరిస్తూ, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు ముగ్గు చూపే విధంగా చేయడం, రైతుల వద్ద ఏంత్ర పరికరాలు వాడుకలో ఉన్నాయి వారికి అవసరమైన యంత్ర పరికరాలు గురించి తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయడం మరియు రైతుల వద్ద నుండి సలహాలు సూచనలు తీసుకుని ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా సోమవారం యర్రగొండపాలెం ఉద్యాన అధికారి పి ఆదిరెడ్డి పుల్లలచెరువు మండలం నరజాములతాండ, యర్రగొండపాలెం మండలం వీరభద్రాపురం, గంజివారిపల్లి గ్రామాలలో జరుగుతున్న రైతన్న మీకోసం వారోత్సవాలు ప్రారంభించి అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం జరిగే విధంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఆదిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నారు. అవి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, మరియు ప్రభుత్వం నుంచి మద్దతు. ఈ ఐదు విధానాలతో రైతులను సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా అడుగు వేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రెండు విడుతలల్లో 14 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సూక్ష్మ బిందు సేద్యం ద్వారా రైతులకు 90 శాతం రాయితీపైన డ్రిప్పులు, స్ప్రింక్లర్లు ఇవ్వడం జరిగింది. ఇక ముందు కూడా రైతులకు ఎంతో తోడ్పాటును అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నవంబర్ 26న అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం జరపాలి

### ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి నేదరపల్లి జయరాజ్ డిమాండ్

(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 24)




మార్కాపురం డివిజన్ ఎంఆర్‌పీఎస్ కార్యాలయంలో భారతదేశం లో 75 సంవత్సరాల క్రితం 1949 నవంబర్ 26న అంబేద్కర్ రాజ్యాంగాన్ని అప్పటి భారత ప్రభుత్వం ఆమోదించమైనది. బ్రిటిష్ పాలనలో 200 సంవత్సరాలు ఏళ్ల బానిస బతుకులు బతికిన భారతదేశాన్ని పాలించటానికి అంబేద్కర్ రాజ్యాంగం తప్పనిసరి అయింది. ఆనాటి ప్రధాని నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ మౌలానా ఆజాద్ లాంటి వారికి అంబేద్కర్ తన రాజ్యాంగం ముసాయిదా అందించడం జరిగింది. విభిన్న భాషలు సంస్కృతులు కులాలు, మతాలు ప్రాంతాలు కలిగిన భారతదేశాన్ని పాలించడానికి అనుకూలమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ రూపొందించారు. ప్రపంచ దేశాల రాజ్యాంగాలను ఆవుపోసన పట్టిన భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించడానికి విదేశీ రాజ్యాంగ నిపుణులు కూడా మెచ్చుకున్నారు. రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల్లో అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని పూర్తి చేయడం జరిగింది. రాజ్యాంగాన్ని సరిగ్గా 75 సంవత్సరాల క్రితం 1949 నవంబర్ 26న ఆమోదించిన రెండు నెలలకు అంటే జనవరి 26 1950 సంవత్సరంలో అమల్లోకి వచ్చింది. అంబేద్కర్ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా భారతదేశ ప్రభుత్వం దేశమంతా ఉత్సవాలు జరుపుతున్నారు. 2016లో మొట్టమొదటిసారిగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం గుర్తించి దేశవ్యాప్తంగా ఆమోద దినోత్సవాన్ని నిర్వహించాలని సూచించింది. కావున ప్రస్తుత రాష్ట్ర కూటమి ప్రభుత్వం నవంబర్ 26న రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పశ్చిమ ప్రకాశం ఎమ్మార్పీఎస్ డివిజన్ కార్యాలయం నుంచి కోరారు.

# రాష్ట్రంలో ఎస్సీలపై దాడి జరిగితే వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## ఎస్సీ కమిషన్ చైర్మన్ కే ఎస్ జవహర్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)

రాష్ట్రంలో ఎస్సీలపై దాడి జరిగితే వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించినట్లు ఎస్సీ కమిషన్ చైర్మెన్ జవహర్ వెల్లడించారు. చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో ఎస్సీలపై జరిగిన దాడిలో బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టం చేశారు. బాధితులు అవమానించబడినచోటే గౌరవంగా బతికేలా చర్యలు తీసుకోవాలని యంత్రాంగాన్ని ఆదేశించినట్లు తెలిపారు. బండ్లమూడి బాధితులను పరామర్శించిన అనంతరం ఎస్సీ కమిషన్ చైర్మెన్ ఒంగోలులో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెండు గ్లాసుల విధానాన్ని చూశామని, బండ్లమూడిలో మాత్రం రెండు బల్లల విధానం అమలవుతుందని తెలిపారు. పెద్ద బల్ల, చిన్న బల్ల అనే విధానాన్ని ఎత్తివేయాలని అధికారులను ఆదేశించినట్లు చైర్మెన్ తెలిపారు. ఎక్కడైనా ఎస్సీలపై దాడి జరిగితే వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఆ తర్వాత విచారణ జరపాలనీ పోలీసు అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అవసరమైతే విచారణ అధికారిని కూడా మార్చమని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైతే అట్రాసిటీ జరుగుతుందో అక్కడ కచ్చితంగా అధికార యంత్రాంగంతో ప్రత్యేక సమావేశాలు పెట్టి బాధితులకు అండగా ఉండాలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యా క్ట్ పటిష్టంగా ఉందని, చట్టం ద్వారా దాడులకు పాల్పడే వారిని భయపెట్టడం జరుగుతుందని, అదే సమయంలో అట్రాసిటీ కి సంబంధించి మరింత చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని ఎస్సీ కమిషన్ చైర్మెన్ జవహర్ తెలిపారు. అంతకు ముందుగా కమిషన్ చైర్మెన్ ను జిల్లాకు చెందిన దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు.







## వైద్యుల అనుమతి లేనిదే మందులు వాడటం ప్రమాదకరం



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 24)

చిన్నచిన్న జబ్బులకు ఎక్కువ మోతాదులో యాంటీబయటిక్ మందులను వాడటం ,అలాగే వైద్యుడు అనుమతి లేకుండా తీసుకున్నట్లయితే ప్రమాదకరమని తొట్టిగారి పల్లె వైద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలో సోమవారం తిమ్మరాజు పల్లె పాఠశాలలో ప్రపంచ ఏ ఎం ఆర్ పై అవగాహన వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ శరీరం వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటుందని త్వరగా బాగవ్వాలని స్వంతంగా మందులు వాడినట్లయితే, మన శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గి, అనారోగ్యం కలుగుతుందన్నారు .జలుబుకు సిరప్ ను స్వంతంగా వాడకూడదన్నారు. వ్యాధిని బట్టి వైద్యుడు మందులను రాసి ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. లార్వాను పూర్తిగా నిర్మూలిస్తే దోమలను పూర్తిగా అరికట్టవచ్చు అన్నారు. గ్రామంలో జ్వరాలు, లార్వా సర్వేలు చేస్తున్నామన్నారు. మండలంలో ఎలాంటి జబ్బులు జ్వరాలు రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు ప్రజలు సహకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు, ఏఎన్ఎం నారాయణమ్మ, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, ఆశలు పాల్గొన్నారు.

# హింస లేని సమాజం కోసం సమైక్య ఉద్యమాలు సాగాలి

## బెతూన్ నర్సింగ్ హోమ్ వైద్యులు - డాక్టర్ ఎన్ ఉదయిని పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)

సమాజంలో రోజు రోజుకీ మహిళలు, చిన్నారుల పై పెరుగుతున్న హింసను అరికట్టేందుకు పాలకులు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేయాలని, మహిళా ప్రజా సంఘాలు సమైక్య ఉద్యమాలు సాగించాలని బెతూన్ నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ ఎన్.ఉదయిని పిలుపునిచ్చారు. నవంబర్ 25 న అంతర్జాతీయ హింసా వ్యతిరేక దినోత్సవం నుండి డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం వరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో జరుగుతున్న హింసా వ్యతిరేక ప్రచారోద్యమ కరపత్రాలను సోమవారం డాక్టర్ ఉదయిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలపై హింస ఒక సాధారణ అంశంగా రూపు దాల్చడం ఆందోళనకరమని అన్నారు. పుట్టుక నుండి మరణం వరకు అన్ని దశల్లోనూ స్త్రీలపై హింస హద్దులు దాటిపోతున్నదని అన్నారు. మహిళలు ఇంటా, బయట ఎక్కడో ఒకచోట ఏదో ఒక రకమైన హింసకు, అకృత్యాలకు, అవమానాలకు, తీవ్రదూషణలకు, హత్యలకు గురవుతూనే ఉన్నారని అన్నారు. లైంగికత ఆధారంగా జరుగుతున్న హింసను అరికట్టేందుకు, సమాజంలో అవగాహన, చైతన్యం కల్పించేందుకు నవంబర్ 25ను ఐక్యరాజ్యసమితి స్త్రీల హక్కుల పరిరక్షణ, స్త్రీలపై జరుగుతున్న హింసా వ్యతిరేక దినంగా ప్రకటించిందని తెలిపారు. మహిళల హక్కులన్నీ మానవ హక్కులేనని ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 10వ తేదీనీ మానవ హక్కుల దినోత్సవం గా ప్రకటించిందని తెలిపారు. ఈ పక్షం రోజులు ప్రపంచవ్యాప్తంగా హింసకు వ్యతిరేకంగా కుటుంబాలు, ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రచార ఉద్యమాన్ని నిర్వహించాలని జరుగుతున్నటువంటి కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని ప్రధాన పట్టణాల్లోనూ, విద్యాసంస్థల్లోనూ ఈ ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. డిజిటల్ హింసను అరికట్టడం కోసం అందరం ఏకమవుదాం అనే నినాదంతో ఈ క్యాంపెయిన్ జరుగుతుందని తెలిపారు. ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఈ ఉద్యమానికి అన్ని విధాలా అండదండలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్ళు జి ఆదిలక్ష్మి, బి రాజ్యలక్ష్మి, కె రాజేశ్వరి, పి నాగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే ఇంటూరి

## రూ.16 లక్షల నిధులతో సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 24)



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పంచాయతీల్లో మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలో సోమవారం ఉదయం 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సి సి డ్రైన్ పనులకు ఎమ్మెల్యే అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రానికి అదృష్టమని, 75 ఏళ్ల వయస్సులో కూడా పరిశ్రమలు తీసుకురావడానికి, యువతకు అవకాశాలు సృష్టించడానికి చంద్రబాబు ఎంతో శ్రమిస్తున్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీల్లో ఎటువంటి మౌలిక వసతులు కల్పించలేదు. పంచాయతీ నిధులను కూడా దుర్వినియోగం చేసి దారి మళ్లించిన నాయకుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను విడుదల చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముందుగా ఈ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాతో ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కరేడు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆదాము, పార్టీ నాయకులు పోలుబోయిన శ్రీను, బాలమురళి, రాంబాబు రమణ, వెంకట్రావు వెంకట్రామిరెడ్డి, రేగలగడ్డ తేజ, కన్నా ప్రసాద్, పామంజి రామదాసు, కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.





# సెమీ క్రిస్మస్ కరపత్రాన్ని ఆవిష్కరించిన కంది రవి శంకర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)

సెమీ క్రిస్మస్ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం ఒంగోలులోని రవి ప్రియ మాల్ నందు ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ చేతుల మీదుగా సెమీ క్రిస్మస్ కరపత్రాన్ని ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దళిత హక్కుల పోరాట సంఘం అధ్యక్షులు చప్పిడి రవిశంకర్ మాట్లాడుతూ 11.12.2025 సాయంత్రం 6 గంటలకు ఒంగోలు ఆర్డిఓ ఆఫీస్ ముందు ఉన్న మదర్ థెరీసా విగ్రహం వద్ద భారీగా సెమీ క్రిస్మస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంది రవిశంకర్‌ని ఆహ్వానించామని, ఈ సెమీ క్రిస్టమస్ నందు భారీగా పేదలకు దుప్పట్లు, చీరలు ప్రేమ విందు, అంతే కాకుండా క్రిస్మస్ పాటలు పోటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓ అబ్రహం, కే ఏసుదాసు, యస్ ధనరాజ్, ఓ సూర్య ప్రకాష్, సిహెచ్ చక్కని, తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులకు జరిమానా




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)

జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఉత్తర్వుల మేరకు విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలలో భాగంగా ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ వారు చెక్ చేస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 12 మంది పట్టుబడ్డారు. పట్టుబడిన 12 మందిని సోమవారం కోర్టు వారి వద్ద హాజరు పరచగా 11 మంది వాహనదారుల్లో ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున రూ.1,10,000 జరిమానా, ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష విధించారని ఒంగోలు ట్రాఫిక్ సీఐ ఎస్ జగదీష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, వాహనదారులందరూ ఎంవీ యాక్ట్ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

# నిరుద్యోగ యువతకు భృతి చెల్లించడంలో కూటమి ప్రభుత్వం విఫలం




(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 24)

కూటమి ప్రభుత్వం హామి ఇచ్చిన మేరకు యువతకు నిరుద్యోగ భృతి చెల్లించడంలో విఫలమైందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షు, కార్యదర్శు లు మడియం చిన్ని, శివకుమార్లు తెలిపారు. సోమవారం స్థానిక డీవైఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర దాటినా ఇంతవరకు అమలు కాలేదన్నారు. అనేకమంది యువత ఉద్యోగాల కోసం కోచింగ్ల కు వెళ్లి తల్లిదండ్రులకు భారం కాలేక తీవ్ర సతమతమవుతున్నారన్నారు. ఇప్పటటికైనా ప్రభుత్వం యువతకు ఇస్తామన్న భృతి అందజేయాలని లేనిపక్షంలో నిరుద్యోగుల పక్షాన ఆందో ళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# ఎస్సీల సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ యాక్ట్ అమలు పై జిల్లా వారీ సమీక్షా సమావేశాలు నిర్వహించాలి

## ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్‌ను కోరిన దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)

ఎస్సీల సంక్షేమ పథకాలు, ఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలుపై జిల్లాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ ను దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు కోరారు. సోమవారం ప్రకాశం జిల్లా బండ్లమూడి వచ్చిన కమీషన్ చైర్మన్ జవహర్, పర్యటన అనంతరం తిరువూరు వెళ్తూ ఒంగోలులో ఆగారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్ర రావు కమీషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు. కోనేరు రంగారావు కమిటీ (కేఆర్సీ) తహసిల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లకు ఎస్సీ ఎస్టీ ఏతర పైళ్ళ నిర్వహణ బాధ్యతను అప్పగిస్తున్నారన్నారు. కోనేరు రంగారావు కమిటీ సిఫారసుల అమలుపై సమీక్ష నిర్వహించాలని నాగేంద్ర కమీషన్ ను కోరారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసుల్లో రిలీఫ్ ఫైళ్ళ క్లియరెన్స్ నత్త నడకన సాగుతోందన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ కేసుల్లో బాధితులకు 95 జీఓ ప్రకారం 90 రోజుల్లో రిలీఫ్ ఇవ్వాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో తహసీల్దారులు సహకరించడం లేదన్నారు. సకాలంలో కలెక్టరేట్ కు రిపోర్టులు పంపడం లేదని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించి, ఎస్సీ ఎస్టీలకు ఆర్థికంగా, ఇంక సర్వీస్ పరంగా నష్టం కలిగిస్తున్న తహసిల్దార్లకు కలెక్టరేట్ రిమైండర్లు పెడుతున్నదే తప్ప, క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఫలితంగా, 90 రోజుల్లో ఇవ్వాల్సిన రిలీఫ్ కోసం సంవత్సరాల తరబడి బాధితులు ఎదురుచూడాల్సి వస్తోందన్నారు. ఇటీవల ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు దఫ దఫాలుగా రిలీఫ్ మంజూరు చేసిందని, వీటి వినియోగానికి సంబంధించిన రికార్డు పరిశీలిస్తే, ఎస్సీ ఎస్టీ కేసుల రిలీఫ్ ఫైళ్ళ క్లియరెన్స్ లో అధికారుల బాధ్యతారాహిత్యం కళ్ళకు కనిపిస్తున్నదన్నారు. రేప్, బలవన్మరణం కేసుల్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వటం లేదన్నారు. ఎస్సీ ఎస్టీ ఆక్ట్ కింద నమోదైన రేప్, బలవన్మరణం కేసుల్లో బాధితులకు/బాధితుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని చట్టం ఉన్నా, గత వైసిపి ప్రభుత్వం హయాం నుండి రేప్ మరియు బలవన్మరణం కేసుల్లో బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వటం లేదన్నారు. 2020 లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హైపర్ రివ్యూ మీటింగులో ఆదేశాలు ఇచ్చాక, తదనంతర కాలంలో, ఒకటి రెండు కేసుల్లో మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారన్నారు. పెండింగ్ లో ఉన్న రేప్ మరియు బలవన్మరణం కేసుల్లో ఉద్యోగాలు ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఏళ్ళ తరబడి నిలిచిపోయిన వేలాది బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని నాగేంద్ర కోరారు. కూటమి ప్రభుత్వానికి ఔట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ మీద ఉన్న శ్రద్ధ ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ మీద లేదన్నారు. రోడ్డు మార్జిన్లే ఎస్సీలకు స్మశానాలు అయ్యాయని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలకు స్మశాన స్థలాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 1235 జీఓ అమలు కావడం లేదన్నారు. దీంతో ఎస్సీలు రోడ్డు మార్జిన్లు, వాగుల్లో వంకల్లో చెరువు లోతట్టు ప్రాంతాల్లో బరియల్ చేస్తున్నారు. వర్షాకాలం ఎస్సీలు మరణిస్తే తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు. నిరుద్యోగ యువతకు 2014 - 19 లో తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసిన స్వయం ఉపాధి యూనిట్లను గ్రౌండింగ్ చేయకుండా వైసీపీ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. కొంతమంది నిరుద్యోగులకైతే యూనిట్ కాస్ట్ లో సగమే ఇచ్చారన్నారు. చాలామంది లబ్ధిదారులకు టిడిపి ప్రభుత్వంలో డాక్యుమెంటేషన్ పూర్తి అయినా, వైసీపీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయించకుండా లోన్లు అడ్డుకుందన్నారు. లోన్లు రాని యువత తీవ్రంగా నష్టపోయారని, వీరి వయసు కూడా పెరిగిందన్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు తీసుకునే లబ్ధిదారుల వయసు 50 సంవత్సరాలకు పరిమితం చేసిందన్నారు. ఇది ఎస్సీ నిరుద్యోగ యువత స్వయం ఉపాధికి శరాఘాతంగా మారిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2014-19 తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలలో గ్రౌండింగ్ కాని యూనిట్లను గ్రౌండింగ్ చేసేలా, యూనిట్ కాస్ట్ లో సగమే ఇచ్చిన యూనిట్లను గుర్తించి, వారికి మిగిలిన సగం కూడా మంజూరు చేసేలా తగు ఆదేశాలు జారీ చేయాలని నాగేంద్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ ను కోరారు. నివేదికలు తెప్పించుకుని తగిన ఆదేశాలు ఇస్తానని ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. ఎస్సీ కమీషన్ ను కలిసిన వారిలో దళిత నాయకులు కాకుమాను రవి, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, మాదిగ డప్పు కళాకారుల సంఘం నాయకుడు జంద్రాజుపల్లి ఆంజనేయులు, పత్రా బంగారం, తదితరులు పాల్గొన్నారు.

# పైప్‌లైన్ లీకేజీలు లేకుండా నీటిని అందించడానికి ప్రత్యేక చర్యలు

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 24)

పైప్‌లైన్ లీకేజీలు లేకుండా నీటిని అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం కనిగిరి పట్టణంలోని 17వ వార్డు ప్రజలు ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన పర్యటించగా వార్డులో పైపు లైన్స్ లేకేజిల వల్ల నీరు వృద్ధా అవుతున్నాయానని తెలుపుగా వెంటనే సంబంధిత అధికారులును పిలిపించి పైప్ లేకేజీలు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణలోని వార్డుల్లో నీటి పైపు లైన్స్ లేకేజీలు రావటం ద్వారా నీరు వృధా అయిపోవడం జరుగుతుందన్నారు. పైపు లైన్స్ లేకేజీలల్లో మురికి నీరు చేరడం ద్వారా అపరిశుభ్రమైన నీటిని త్రాగడం ద్వారా వ్యాదులు వచ్చే అవకాశం ఉందన్నారు. నీరు సరఫరా అయ్యే పైపు లైన్స్ డ్యామేజ్ లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ మాధవరావు, శానిటరీ సెక్రటరీ రాజశేఖర్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్ రిపోర్టును జి టి భరత్ సంస్థ త్వరితగతిన ఇవ్వాలి

### ఎంపీ మాగుంట





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)

ఒంగోలు సమీపంలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి ప్రాజెక్ట్ రిపోర్టు తయారు చేసే టెండర్‌ను దక్కించు కొన్న జి టి భరత్ సంస్థ ప్రతినిధులు పరమిత రాయ్, అనిన్‌దితా రాయ్, దీపక్ బట్టాచార్యతో కూడిన బృందం కొత్తపట్నం మండల పరిధిలోని ఆలూరు, అల్లూరు గ్రామాల్లో సోమవారం పర్యటించారు. ఆలూరు, అల్లూరుతో పాటు సమీప గ్రామాలలోని పరిస్థితులు, ప్రజల జీవన విధానం, ప్రభుత్వ సంస్థలు, జనాభా, వున్న ప్రభుత్వ -ప్రైవేటు భూములు, రైతులు, తదితర వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకొన్నారు. తదుపరి బృంద సభ్యులు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డితో ఫోనులో సంభాషించి వివరాలు తెలియజేశారు. అన్ని విషయాలు పరిశీలించి ఎయిర్ పోర్టు ప్రాజెక్ట్ రిపోర్టును త్వరితగతిన అందించాలని బృంద సభ్యులను ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు.

# పిజిఆర్‌ఎస్‌కు 210 అర్జీలు



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 24)

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీదారులు అందజేసిన సమస్యల అర్జీలను పరిశీలించి పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారులు సమస్యల అర్జీలను కలెక్టర్ కు అందజేశారు కలెక్టర్ అర్జీలను పరిశీలించి సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీ దారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపాలన్నారు పరిష్కారం చేయలేని అర్జీలు సంబంధించి ఎందుచేత అర్జీలు పరిష్కారం కాలేదన్న సమాచారాన్ని అర్జీదారులకు ఫోన్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా అర్జీదారునికి తెలియజేయాలన్నారు. తొలిసారిగా పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు వస్తే అధికారులు స్పందించి వారి అర్జీని పరిష్కరించాలన్నారు. ప్రజలు ఎవరైనా రెండు పర్యాయాలు దాటి అర్జీలు ఇస్తే నమోదు సమయంలోనే వారి ఆధార్ కార్డు అనుసంధానంతో పింక్ స్లిప్ ధ్రువీకరణ పత్రం వస్తుందన్నారు. గతంలో వారిచ్చిన అర్జీలు, వాటి పరిష్కారం వివరాలు వస్తాయన్నారు. వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులకు ఈ విషయాలపై అవగాహన కల్పించారు. పింక్ స్లిప్ వస్తే వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, తదుపరి తక్షణమే పరిష్కార మార్గం చూపాలన్నారు. అధికారులంతా మీ పరిధిలోకి వచ్చిన అర్జీని నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలన్నారు. మొంథా తుపాను వల్ల నష్టపోయిన మత్స్యకారులు, చేనేతలకు నిత్యవసర సరుకులు, పరిహారాన్ని తక్షణమే పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో మీ కోసం కార్యక్రమం

### పోలీస్ గ్రీవెన్స్‌కు 63 ఫిర్యాదులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను పోలీస్ అధికారులు స్వీకరించి వారితో మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు మరియు ఇతర సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. ప్రజల విశ్వాసం పెంపొందించడమే కాకుండా బాధితులకు తక్షణ సహాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, కనిగిరి సీఐ ఖాజావలి, వై పాలెం సీఐ కె అజయ్ కుమార్, పొదిలి సీఐ యం రాజేష్ కుమార్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.








On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

## రైతన్నా మీకోసం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న యర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, నవంబర్ 24)**

వ్యవసాయ రంగానికి, రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. దోర్నాల మండలంలోని చిన్న గుడిపాడు పంచాయితీలో సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతులకు ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, పంచసూత్ర వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు.వ్యవసాయ అధికారులు రైతులను సాంప్రదాయంగా వస్తున్న పంటల సాగును కాకుండా, నూతన, లాభదాయకమైన పంటల వైపు అడుగులు వేసేలా ప్రోత్సహించి, సిద్ధం చేయనున్నారు. మార్కెట్ ధరలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, దానికి అనుగుణంగా పంట మార్పిడి చేసుకునే విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. దీంతో పాటుగా, పంటల సాగులో ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించడం వంటి వాటిపై కూడా రైతులకు అవగాహన కల్పించనున్నారు. కార్యక్రమంలో భాగంగా, రైతు సేవ కేంద్రంలో పనిచేసే అగ్రికల్చర్ అసిస్టెంట్‌తో పాటు ఆరుగురు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి రైతుల సమాచారాన్ని సేకరిస్తారు. అలాగే, 'పంచ సూత్రాల' అమలుపై రైతులకు అధికారులు అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ అధికారులను కూడా భాగస్వామ్యం చేసింది. ఈ అధికారులు ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్లించేలా తగిన సూచనలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మాబు, టిడిపి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ధర్నా

### హెచ్ఆర్ పాలసీ, ఉద్యోగ భద్రత పై పోరాట దీక్ష

### విద్యాశాఖలో సమగ్రశిక్ష ఉద్యోగులను విలీనం చేయాలని డిమాండ్




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)**

ఏపీ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రకాశం జిల్లా సమగ్రశిక్ష రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి కళ్యాణి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ ,జెఎసి గౌరవ అధ్యక్షులు రమేష్ జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ,22రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం రాసి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్ర విద్యా శాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులను విలీనం చేయాలని, ధరలు కనుగుణంగా వేతనాలు అన్ని కేటగిరీలుకు పెంచి, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. పార్ట్ టైమ్ ఉద్యోగులను ఫుల్ టైమ్ వోకేషనల్ టీచర్స్‌గా మార్చి, సిఆర్ఎంటిలను వందల కిలో మీటర్లు దూర ప్రాంతాలకు బదిలీ చేయడాన్ని ఆపాలని లేని పక్షంలో విస్తృత పోరాటాలకు సిద్ధపడతామని తెలియజేశారు. ఈ ధర్నాకు మద్దతుగా పాల్గొని పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు శేషయ్య మాట్లాడుతూ మీ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు హరిబాబు, జేఏసీ నాయకులు అనిల్, వినయ్, శ్రీదేవి, కిరణ్, ఆనంద్, మాధవాచారి, జాన్ సైదా, కవిత, తదితరులు పాల్గొన్నారు.





# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజావేదిక



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 24)**

ఒంగోలు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు స్వీకరించారు. ప్రజలు వెల్లడించిన ప్రతి సమస్యను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో వెంటనే చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



# మండల పార్టీ అధ్యక్షులతో సమావేశం

### జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని సత్కరించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ కన్వీనర్లు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, నవంబర్ 24)**

ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లాలోని మండల పార్టీ అధ్యక్షులతో దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సోమవారం ఒంగోలులో పార్టీ కార్యాలయంలో సమావేశమై మండల పార్టీ నాయకులతో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మండల పార్టీ నాయకులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, అక్రమాలను, దోపిడీ విధానాలను అక్రమ మద్యం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణని ప్రజలలోకి తీసుకెళ్లి కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. అనంతరం యర్రగొండపాలెం నియోజకవర్గంలోని యర్రగొండపాలెం మండల కన్వీనర్ ముసలారెడ్డి, పెద్దారవీడు మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, దోర్నాల మండల కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి, పుల్లలచెరువు మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు మర్యాదపూర్వం కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలను జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి వివరించారు.

# రైతు సేవా కేంద్రంలో రైతన్నా మీ కోసం కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 24)**

మండలంలో అన్ని గ్రామ రైతు సేవా కేంద్రంలో రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొన్నలూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సింగరకొండ సహాయ వ్యవసాయ సహాయకులు డాక్టర్ ఈ. నిర్మలా కుమారి మాట్లాడుతూ అన్నదాతలకు రానున్న కాలంలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ద్వారా రైతులకు మేలు చేయాలని నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ప్రభుత్వం నుండి మద్దతు మరియు పాడి రైతులకు అండగా నిలిచి రైతులకు మేలైన యాజమాన్య పద్ధతిలో అధిక ఉత్పాదకత సాధిదించాలని ఈ కార్యక్రమం ఉద్దేశం అని తెలియజేసారు. మండల వ్యవసాయాధికారి వి రాము మాట్లాడుతూ ఈ కార్యక్రమం 24 వ తేదీ నుండి డిసెంబర్ 3 వ తేదీ వరకు అన్నీ రైతు సేవా కేంద్రాలలో జరుగుతుందని ,రైతు కుటుంబాలు అందరి సమాచారాన్ని సేకరించి వారి వివరాలని ఆన్ లైన్ లో పొందుపరచడం జరుగుతుందని తెలియజేసారు, పై కార్యక్రమంలో పశు వైద్య అధికారి డాక్టర్ పి శివరామ కృష్ణ, ప్రకృతి వ్యవసాయ అధికారి ఎస్తేరు రాణి, పొన్నలూరు గ్రామ వ్యవసాయ సహాయకులు టివివి నారాయణ, అన్ని శాఖల అధికారులు, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కంభంలో రోడ్డు ప్రమాదం సిమెంట్ లారీ ఢీకొని యువకుడు మృతి

**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 24)**

పట్టణంలోని కందులాపురం సెంటర్‌లో సోమవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సయ్యద్ షేర్ అలీ (23) అక్కడికక్కడే మృతి చెందాడు. సిమెంట్ లోడుతో వెళుతున్న లారీ బైకును ఢీకొట్టడంతో ఈ విషాదకర ఘటన చోటు చేసుకుంది. సిమెంట్ లోడుతో వెళుతున్న ఒక భారీ లారీ, కంభం పట్టణంలోని ప్రధాన రహదారిపై వేగంగా వస్తూ ఎదురుగా బైకుపై వస్తున్న సయ్యద్ షేర్ అలీ బంధువులు కంభంలోని ఓ ఆసుపత్రిలో ఉన్నారని తెలిసి చూసిరావడానికి వెళ్లేక్రమంలో ఎదురుగా ఎదురుగా వస్తున్న సిమెంట్ లారీ యువకుడిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదం ధాటికి యువకుడి తల మొత్తం నుజ్జునుజ్జు అయింది. తీవ్ర గాయాల కారణంగా షేర్ అలీ సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయడు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ లారీని వదిలి పారిపోయే ప్రయత్నం చేయగా స్థానికులు పట్టుకొని పోలీసులకి అప్పగించినట్లు సమాచారం. సమాచారం అందుకున్న కంభం పట్టణ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. లారీ డ్రైవర్‌ను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.






